


నిజమైన లబ్ధిదారులకే పథకాలు

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 06 జూన్ , 2025 | పేజీలు : 06

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## మొక్కలు నాటడం, పెంచడం జీవిత చర్యల్లో భాగం కావాలి

## జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట:** భావితరాలకు మంచి పర్యావరణ అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆటవిశాఖ ఆధ్వర్యంలో వారి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి నర్సింహా, జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం దినచర్యలలో భాగమన్నారు. అటవిశాఖ కార్యాలయాన్ని చూస్తే చాల ముచ్చటగా ఆహ్లాదంగా ఉందన్నారు. కలెక్టరేట్ చుట్టూ ఇలాంటి ఆహ్లాద వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారి నాగయ్యకు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంసందర్భంగా ప్లాస్టిక్ పోల్యూషన్ అనే నినాదాన్ని తీసుకున్నారని అందరు కలిసి ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగామార్చడానికి అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో బిగ్ డ్రైవ్‌చేపట్టి లక్షలలో మొక్కలు నాటాలన్నారు. మున్సిపాలిటి పరిధిలో ఉన్న పార్కులలో కెమికల్ మందులు వాడాలన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూల్ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరిండెంట్ కె.నర్సింహా, పరిశ్రమల పరిమశ్రమల గ్లీనరీ తగ్గుపోతుందని, పరిరక్షణ కోసం మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ శ్రీనివాస్‌నాయక్, డిసివో పద్మ, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివవాస్‌నాయక్, హుజూర్‌నగర్ కమిషనర్ పద్మ, మున్సిపాలాటి జిల్లా పరిశ్రమల ఆధర్యంలో డిసివో పద్మ, ఆనందరెడ్డి, ఎఇ సుభ్రమణ్యశాస్త్రి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్డీవో ఆనందరెడ్డి, ఈఈ సీత రామయ్య తదితరులు పాల్గొన్నారు.



### అందరూ మొక్కలు నాటాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ప్రపంచంలో కాలుష్యం రోజు రోజుకు ఆధికం అయ్యి ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్నదని, అట్టి ముప్పు నివారణ భావితరాల శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించుటకు విధిగా మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. జూన్ 5న పురష్కరించుకుని పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు పక్కన అమృత్ పథకం ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం మానసాగర్ రోడ్డు నెంబర్ 4 లోని పూర్తి చేసిన రోడ్డును పరిశీలించారు. జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించిన పనులను కాంట్రాక్టర్‌లు నాణ్యతతో చేయాలని, ఫైల్ ప్రాసిసింగ్ నియమ నిబంధనల ప్రకారం ఉండాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ ఇఇ యం.కిరణ్, డిఇ సత్యారావు, పబ్లిక్ హెల్త్ ఇన్స్‌పెక్టర్ డిఈ రమాదేవి, సానిటర్ ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎఇ నరేందర్, రాజారెడ్డి, తిరుమలయ్య, ప్రసాద్, టిఎంసి శ్వేత, మహిళ సంఘాలు పాల్గొన్నారు.




# 8న సూర్యాపేట 4వ జిల్లా మహాసభ

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా 4వ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మబిక్షం భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మనదేశంలో 1925 డిసెంబర్ 26న ఉత్తర్ ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో స్థాపించబడిందని 2025 డిసెంబర్ నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిందని అన్నారు. తెలంగాణ నైజాం రాచరిక వ్యవస్థ నిర్మూలన కోసం భూస్వామి దోరల పెత్తందారి వ్యవస్థ నుండి పేదల విముక్తి కోసం దున్నే వారికే భూమి కావాలని రైతుకూలీలను సంఘటిత పర్చి పీడిత ప్రజలపక్షాన నిలబడి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వేలాది మంది అమరవీరుల త్యాగాల వారసులుగా నేటి తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకీలక పాత్ర పోషించిందని అన్నారు. సూర్యాపేట జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం తాగునీరు కావాలని, నిరంతరం పోరాడుతూ ప్రజల మద్యన ఉండి పేద




ప్రజల ఉచిత వైద్య, విద్య కావాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రైతు కూలి కార్మిక సమస్యల పరిష్కారం కోసం ప్రజాపోరాటాలు నిర్వహించి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్‌గౌడ్, గన్న చంద్రశేఖర్‌లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ నాయకురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, చామల అశోక్‌కుమార్, గుగులోతు రాజారాం, ఖమ్మంపాటి రాము, ఎండి పాషా, నిమ్మల ప్రభాకర్, పెంద్రకృష్ణ, దేశగాని హేమలత పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని కాపాడుకుందాం

**ప్రజాపక్షం/ హాలియా:** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని హాలియా మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం హాలియాలోని లింగారెడ్డి వెంచర్లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామదుర్గారెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడితేనే రానున్న తరం యువత మనుగడ సాగిస్తుందని చెప్పారు. ప్లాస్టిక్ రహిత సమాజంలో రానున్న యువత ఉండాలని అందుకు ఇప్పటినుంచే మనం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని సూచించారు. విధిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటే బాధ్యతను తీసుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నూతన్‌కల్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తోట్ల ప్రభాకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహిస్తున్న మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్‌గౌడ్, గన్నా చంద్రశేఖర్ లు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు ఈ మహాసభలకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దండుగ రాములు, సోమన్న, వెంకన్న, బిక్షం పాల్గొన్నారు.

# ప్రశాంతంగా బక్రీద్ పండుగ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ప్రశాంత వాతావరణంలో ముస్లీం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఎస్ఐ అజ్మీర రమేష్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన హిందువులు, ముస్లీంల పీస్ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందు, ముస్లీంలు సోదర భావంగా మెలగాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముస్లీం సోదరులు బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. బక్రీద్ పండుగకు మండల ప్రజలందరూ సహకరించాలని కోరారు.



## మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ మున్సిపాలిటి ఆధ్వర్యంలో పట్టణంలోని జ్యోతిరావుపూలే భవన్, సంత్‌సేవాలాల్ భవన్, అంబేద్కర్ భవన్‌ల పరిసరాల్లో మొక్కలను నాటి ఆయన మాట్లాడారు. రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం వల్ల పర్యావరణం పూర్తిగా దెబ్బ తింటుందన్నారు. కావునా ప్రతి ఒక్కరు తమవంతు సామాజిక బాధ్యతగా తమ పరిసరాల్లో వీలైనన్ని మొక్కలను నాటాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పేదల వరం సిఎం సహాయ నిధి



సీఎం సహాయ నిధి పేదల పాలిటి గొప్ప వరం లాంటిదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 34వ వార్డు గాంధీనగర్‌కు చెందిన చెట్టుపల్లి పుష్పకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును ఆయన అందచేసి మాట్లాడారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్‌చార్జి ఉబ్బపల్లి కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల బిజెపి పట్టణ శాఖ కార్యవర్గాన్ని అధ్యక్షులు గుండాల నరేష్ ఒక ప్రకటన ద్వారా విడుదల చేశారు. ఉపాధ్యక్షులుగా ముప్పా సుఖేందర్‌రెడ్డి, అమరోజు సునిత, వైరాల రాహుల్, వెలిమినేటి భానుప్రకాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా కందాటి చంద్రారెడ్డి, సుంచు శ్రీనులు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా బెల్లి నరేష్, నాలవత్ కృష్ణ, కన్నెబోయిన మురళి, నల్ల మాల్లారెడ్డి, బొక్క ధనుంజయ్‌రెడ్డి, కోశాధికారిగా దేవరపల్లి సురేందర్‌రెడ్డి, సభ్యులుగా మరో 6గురు ఎన్నికయ్యారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో కాడిఎద్దు విద్యుత్ ఘాతంతో గురువారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బాధిత రైతు దేశబోయిన శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం గురువారం చేనులో గుంటక తోలి రోజు వారిగా మేతకు ఎడ్లను మేపుతుండగా ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండటంతో దగ్గరగా మేస్తున్న ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతి చెందిందని వాపోయారు. ట్రాన్స్ఫార్మర్స్ పూర్వం నుండి కిందికి ఉండడం వల్లనే తన కాడేద్దు చనిపోయిందని బాధిత రైతు ఆరోపించాడు. ఎద్దు సుమారు డెబ్బై వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు



**ప్రజా పక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలం ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని, సగానికి పైగా అనర్హులకే ఇండ్లు కేటాయించారని, భూములు ఉన్నవారికి అర్హత లేనివారికి ఇల్లులు కేటాయించారని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతివాటం ప్రదర్శించారనీ బిఆర్ఎస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి అన్నారు.ఎంతోమంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు లేక, ఇండ్లు లేక అద్దె ఇళ్లల్లో ఉంటున్న వారికి కాకుండా కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో సగానికి పైగా అనర్హులేననీ అన్నారు. ప్రజాపాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక పారదర్శకంగా జరగాలని ప్రతి నిరుపేదకుప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అత్యంత నిరుపేదలను మొదటి జాబితాలో ఎంపిక చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే ఆదేశాలు ఖాతరు చేయకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడంవాస్తవాలను తెలుసుకోకుండానే కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన లిస్ట్ ఫైనల్ చేయడం చాలా బాధాకరమన్నారు.

## రామలింగేశ్వరుని ఆలయంలో మహాకుంభాభిషేకం



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం నుండి మహాకుంభాభిషేకం ఘణంగా ప్రారంభమైంది. ఆలయ నిర్మాణ దాతలు కంచర్ల కృష్ణారెడ్డి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో కుంభాభిషేకం కోసం ముమ్మర ఏర్పాట్లను గావించారు. శ్రీశ్రీశ్రీ కంచి కామ కోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి ఆధ్వర్యంలో మహా కుంభాభిషేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 8వ తేది ఆదివారం రోజున కార్యక్రమాలు ముగియనున్నాయి. కుంభాభిషేక కార్యక్రమాలలో భాగంగా గురువారం రోజున అఖండ దీపారాధన, ఋత్వికరణం, దీక్షాచరణ, గోపూజ, యాగశాల ప్రవేశం, నవగ్రహ అవాహనం, బ్రహ్మకలశ స్థాపన, మూల మంత్ర హోమం, చతుర్వేద పారయణం, మూల మంత్ర జప హోమం, సహస్ర కుంకుమార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈనెల 7 శనివారం రోజున బొడ్రాయి అభిషేక కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటి నుండి ఒక బిందె నీటితో బొడ్రాయికి అభిషేకం చేయనున్నారు. ఈ నెల 8న ఆదివారం చివరి రోజున ఉదయం రేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమంతో పాటు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదే రోజు సాయంత్రం పార్వతిరామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.

8న కెటిఆర్ రాకః తమ స్వగ్రామంలోని పార్వతిరామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగే మహా కుంభాభిషేక కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిధిగా విచ్చేయనున్నట్లు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన కోరారు.

## గ్రీన్‌క్లబ్ ట్రస్టు అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** గ్రీన్‌క్లబ్ ట్రస్టు ఆధ్వర్యంలో జూన్ 5న అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కొత్త బస్టాండ్ వరకు వాక్ ఫర్ బెటర్ ఎన్విరాల్‌మెంట్ అంశంపై సింగిల్ యూస్ ప్లాస్టిక్ తిరష్కరణపై ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీని గ్రీన్ ట్రస్టు సలహాదారుడు జె.శశిధర్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు బాధ్యులు అన్నారు. అధ్యక్షులు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు ప్రకృతిని గౌరవిస్తూ గాలి, నీరు, ఆహారాన్ని కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ నినాదాలుచెబుతూ ర్యాలీని నిర్వహించారు. దశరథ ఫౌండేషన్ కొరేపల్లి కృష్ణ సహకారంతో ఉచితంగా చేతి సంచులు ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట కిరణ్, బొలిశెట్టి మధు, గండూరి కృపాకర్‌రావు, మిర్యాల వెంకటేశ్వర్లు, తల్లాడ రామచంద్రయ్య, మీలా మహదేవ్, సువర్ణలక్ష్మి పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా గ్రామాలలో వ్యవసాయ భూముల్లో ఎలాంటి సమస్యలున్న ఈనెల 13 వరకు అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగపరచుకోవాలని చిల్లాపురం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. గ్రామాలలో బాధితుల నుండి భూ సమస్యలు ఆర్జీలను స్వీకరించి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించనున్నట్లు తెలిపారు. బాధితుల ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న సదస్సులను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ డి.జానయ్య, ఆర్ఐ జుబేరుద్దీన్, జూనియర్ అసిస్టెంట్స్ వెంకన్న, సాయికుమార్ పాల్గొన్నారు.



## ముగిసిన హాకీ శిక్షణా శిబిరం

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా క్రీడల మరియు యువజన శాఖ ఆధ్వర్యంలో చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో నిర్వహించిన హాకీ క్రీడా ఉచిత శిక్షణా శిబిరం గురువారం రోజున ముగిశాయి. మే నెల 1 న ప్రారంభమైన ఈ శిక్షణా శిబిరంలో సుమారు 50 మంది క్రీడాకారులు హాకీలో శిక్షణ పొందారు. ముగింపు కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు పాల్గొని మాట్లాడుతూ శిక్షణ పొందిన చిన్నారులు భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాకీ కోచ్‌లు గంగాపురం రాము, కొండ పరమేష్, ఎలుగు శేఖర్, నాయకులు కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు, ఉయ్యాల నరేష్, జనపాల శ్రీను, చెరుకు సైదులు, బండ్ల నరేష్, సుంకరి శేఖర్, జనగాం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విరివిగా మొక్కలు నాటండి



**ప్రజాపక్షం/చిట్యాలః** పర్యావరణం అభివృద్ధి చెందడం కోసం పట్టణ పౌరులు విరివిగా మొక్కలు నాటాలని మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి సూచించారు. 100 రోజుల మున్సిపాలిటి అభివృద్ధి ప్రణాళికలో భాగంగా గురువారం రోజున అమృత మిత్ర కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అడవుల పెంపకాన్ని సమృద్ధిగా చేసుకోవాలని, తద్వారా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో, పెరట్లలో, వ్యవసాయ క్షేత్రాలలో మొక్కలను నాటి పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను, మేనేజన్ నజ్మత్ ఫాతిమా, మెప్మా అధికారిణి ఎన్ సరిత, సానిటరి ఇన్స్‌పెక్టర్ ఎం శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం

**ప్రజాపక్షం/చిట్యాలః** తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశం కల్పించి వాటి బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చిట్యాల మండల శాఖ అధ్యక్షులు ఏశమల్ల నాగయ్య అన్నారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెంకటాపురం, నేరడ, ఉరుమడ్ల, వనిపాకల, వట్టిమర్తి గ్రామాలలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన విద్యార్థుల నమోదు ప్రచార జాతలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థుల విద్యాభ్యాసం కోసం అనేక సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం లాంటివి అందిస్తున్న నేపధ్యంలో ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బొప్పని యాదయ్య, జనకి, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.





## 181 దరఖాస్తులు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ తెలిపారు. మండల పరిధిలో తిరుగండ్లపల్లి , డిబి పల్లి లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తిరుగండ్లపల్లి లో 44, డిబి పల్లిలో 137, మొత్తం 181 దరఖాస్తుల ను రైతుల వద్ద నుండి స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్, ఆర్ ఐ పాండురంగారెడ్డి ఉన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు వినతి

**ప్రజా పక్షం/మర్రిగూడ:** మర్రిగూడ మండలములోని కొట్టాల గ్రామానికి చెందిన అచ్చిని సత్తయ్య మునుగోడు లో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. సత్తయ్య ఏసంగి పంట వడ్లను శివన్నగూడ రైతు సేవ సహకార సంఘం మార్కెట్కు131, బస్తాలు, క్వింటాలు 52,40 కేజీలు అయినవి. 17 శాతం మ్యాచరు వచ్చింది. ఇట్టి వడ్లకు రూపాయలు1,21.568. వచ్చినవి సొసైటీకి వెళ్లి అడగగా నీ ఒడ్లు కటింగ్ అయినయి 2500 తక్కువగా వస్తున్నాయి అని చెప్పినారు. ఏసంగి పంట కాలంలో సొసైటీకి 37 లారీల ఒడ్లు ఖరీదు చేసినారు. రైతులకే కాకుండా హమాలీలకు కూడా డబ్బులు ఇవ్వలేదు. సొసైటీలో జరుగుతున్న అవినీతి దందాను వెలికి తీసి రైతులకు న్యాయం చేయాలని అచ్చిని సత్తయ్య కలెక్టర్ ఇలా త్రిపాటిని వేడుకున్నారు.

## నేడు పెద్దాపురంలో రెవెన్యూ సదస్సు

**ప్రజాపక్షం/ నాంపల్లి:** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో భాగంగా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో నేడు రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ దేవా సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దాపురంలో నిర్వహించే రెవెన్యూ సదస్సు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించనున్నామని భూముల్లో సమస్యలు ఉన్న రైతులు అధికారులకు దరఖాస్తు చేసుకొని సమస్యను తెలియజేయాలన్నారు. అనంతరం ఆ దరఖాస్తులను పరిశీలించి సమస్య అయ్యేలా చూస్తామని తెలిపారు.

## ప్రకృతిని కాపాడుదాం

**ప్రజాపక్షం/నందికొండ:** ప్రకృతిని కాపాడడం, పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యతతో పాటు భవిష్యత్తు తరాలను రక్షించుకోవడమేనని నాగార్జునసాగర్ ఫారెస్ట్ డివిజన్ సెక్షన్ ఆఫీసర్ రమేష్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు గురువారం నాగార్జునసాగర్ ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని అర్బన్ పార్క్ అటవీ ప్రాంతంతో పాటు పొట్టి చలమ సమీపంలోని సమ్మక్క సారక్క దేవాలయం నుండి నెల్లికల్ క్రాస్ రోడ్డు ఇరువైపులా అటవీ ప్రాంతంలో ఉన్న ప్రదేశాలలోని నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను ప్లాస్టిక్ వస్తువులను ఏరివేసి అర్బన్ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.



# అనాథ పిల్లలకు రూ.10వేలు సాయం

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** అనాథ పిల్లలకు అండగా నిలిచి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందచేసి మానవత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ నాయకుడు, నల్లగొండ సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి.వివరాలలోకి వెళ్లినట్లయితే మండలంలోని పెద్ద గుమ్మడం గ్రామానికి చెందిన మస్క వెంకట మంజులలు ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మరణించారు.వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. నాలుగు సంవత్సరాల కుమార్తెతో పాటు నెల రోజుల కొడుకు ఉన్నారు.ఆరు నెలల క్రితం ఆర్థిక సమస్యల కారణంగా తండ్రి చనిపోయాడు అంతేకాకుండా కుమారునికి జన్మనిచ్చి తల్లి సైతం గత కొద్ది రోజుల క్రితం మరణించింది.వీరి యొక్క కుటుంబా అనాధ దీన పరిస్థితిని స్థానిక నాయకులు వెంకట్ రెడ్డికి తెలియచేయడంతో ఆయన వెంటనే స్పందించి ఆర్థిక



సహాయాన్ని అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి గురవయ్య,రమణపల్లి యాదగిరి, బొమ్మ వెంకటేష్,గడ్డం వెంకన్న,గురవయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు కేతవత్ రమేష్ నాయక్,బొల్లిగోర్ల కోటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** వివిధ రకాల కాలుష్యాల వలన ప్రతినిత్యం సమాజంలో అనేక రకాల సమస్యలను ప్రజలు ఎదుర్కొంటుందని, అందువలన అన్ని రకాల కాలుష్యాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉందని గ్రీన్ సోషల్ సర్వీస్ సొసైటీ చైర్మన్ ఏనుగుల శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చిన జివిఆర్ గెలాక్సీ స్కూల్ చైర్మన్ గోనె వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని మర్రిగూడలో జివిఆర్ గెలాక్సీ స్కూల్ దగ్గర మొక్కలు నాటడం జరిగింది. చర్లపల్లి లోని అనేశ్వరమ్మ గుట్ట దగ్గర పదివేల చింత. రాగి. మర్రి. అల్లం నేరేడు. సీతాఫలం. ఇరికి. వేప ఇతర విత్తనాలను దాతల సహకారంతో సేకరించి చల్లటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర ఎన్జీవో సంస్థలు. ఏనుగుల వెంకట్ రెడ్డి. బొడ్డుపల్లి వెంకట చారి. పి విజయలక్ష్మి. కత్తుల హరికృష్ణ. జి వెంకటేశ్వర్లు. ఏ సుదర్శన్. ఉంగరాల శంకర్. వి వెంకన్న. అక్షిత్ రెడ్డి. దినేష్ రెడ్డి , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే చదివిద్దాం

**ప్రజా పక్షం/మర్రిగూడ:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫడరేషన్ జిల్లా శాఖచే నిర్వహిస్తున్న ప్రచార జాత మర్రిగూడ మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ మన ఊరిప్రభుత్వ బడి ముద్దు ప్రైవేట్ బడి వద్దు అనే నినాదంతో ప్రచార జాత నిర్వహిస్తున్నామని, మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ బోధనతోపాటు రెండు జతల ఉచిత యూనిఫాం దుస్తులు, మధ్యాహ్న భోజనము,రాగి జావా, ఉచిత పాఠ్య పుస్తకాలు, నో టు పుస్తకాలు వాటితో పాటు నాణ్యమైన సమానమైన అంతరాలు లేని ఆంగ్ల బోధన నిర్వహిస్తూ మన ఊరిలోనే ఆంగ్ల బోధన అందిస్తున్నాము. అందమైన అలంకరణ గల తరగతి గదులు ,బెంచీలు టి.ఎల్.ఎమ్ తో బోధన మెరుగైన



వసతులతో ఉన్నతమైన విద్యా అర్హతలతోఉన్న ఉపాధ్యాయులు బోధనను అందిస్తున్నాము. ఈ ప్రచారం జాత కార్యక్రమంలో మర్రిగూడ మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య, కోశాధికారి బండారు గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు, రజియుద్దీన్,అశోక్, కరీం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను విధులలోకి తీసుకోవాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఇటీవలే విశాఖ స్టీల్ కంపెనీలో 17వేల మంది ఉద్యోగులలో 5500 మందిని ఏకబీకిన తొలగించడాన్ని నిలిపివేయాలని తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని ట్రేడ్ యూనియన్ల నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్ బేగంపేట గ్రాండ్ కాకతీయ హోటల్లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ నరేష్ బన్సల్ ఎమ్‌పి,కమిటీ సభ్యులు (లేబర్,టెక్స్‌టైల్స్,స్కిల్ డెవలప్మెంట్ )విజిట్ నిమిత్తం రాగా, సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను జాతీయ ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు డా.సంజీవరెడ్డి ఆదేశాల మేరకు కార్మికుల సమస్యలను వివరించడం జరిగింది. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శులు యరగాని నాగన్నగౌడ్,మంత్రి రాజశేఖర్ ఆదిల్ షరీఫ్,ఉపాధ్యక్షులు బి. విజయ్‌కుమార్‌యాదవ్,ఏఐటీయూసీ,సిఐటీయూ,హెచ్‌ఎంఎస్,సెంట్రల్ నాయకులు పలు అంశాలపై మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను కావాడాలని,కాంట్రాక్ట్,అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందించాలని కమిటీ కి ట్రేడ్ యూనియన్ నాయకులు తెలిపారు.






## భూభారతి రెవిన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను రైతులు భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం మండలంలోని గ్రామంలో జరిగిన భూభారతి రెవిన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రిజిస్ట్రేషన్ ప్రకీయ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ, కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. రెవిన్యూ సదస్సులో 59 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. తన సమస్యపై వచ్చిన పబ్బు శివయ్యకు కలెక్టర్ దరఖాస్తు స్వీకరించి రసీదు అందజేశారు. ప్రతి రైతు దరఖాస్తులను అందజేసి రసీదు పొందాలని కలెక్టర్ తెలిపారు. తహసిల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ గోపి, ఆపరేటర్ సందీప్ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ



**ప్రజాపక్షం/ నాంపల్లి:** మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రొసీటింగ్లను పంపిణీ చేశారు. గురువారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో భాగంగా మునుగోడులో నీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొంత మంది లబ్ధిదారులకు మంజూరు ఆయన ఇండ్ల ప్రొసీడింగ్లను పంపిణీ చేయగా మిగతావి వివిధ గ్రామాల కార్యదర్శిలతో పాటు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రతి ఆటడుగు కుటుంబానికి లబ్ధి చేయ కోరుతుందని అందులో భాగంగానే నిరుపేదలైన లబ్ధిదారులకు ఇండ్లను అందించామని అన్నారు. లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణాలను ప్రారంభించి నిర్మించుకోవాలని సూచించారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డిజిల్ సేవలను అందించాలని కొండమల్లేపల్లి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన పిజేఆర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పెట్రోల్ బంక్ నిర్వాహకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ నిర్వాహకులు పెద్దబావి జనార్ధన్‌రెడ్డి పద్మావతి, అభిలాష్‌రెడ్డి మాధురి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూడావత్ మంగ్యనాయక్, గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ బోడ యాదయ్య, బచ్చనబోయిన శ్రీనివాస్, పాంపాటి శ్రీధర్, మంచికంటి జగన్, చెట్లపల్లి శ్రీనివాస్, బండారి రాములు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత







**ప్రజాపక్షం/కోదాడ:** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. గురువారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వందరోజుల ప్రణాళిక అమలులో భాగంగా పట్టణంలోని 14వ వార్డు శ్రీరామ్ నగర్‌లో ఉమెన్‌ఫర్ ట్రీ వనమహోత్సవం కార్యక్రమంలో మహిళలకు మొక్కలు పంపిణీ చేసి అనంతరం నాటి మాట్లాడారు. వార్డులో డ్రైనేజీల వద్ద దోమల మందును పిచికారి చేయించి మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్‌ను ప్రారంభించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సాయిలక్ష్మి, ఎఈ అంజలి, ఎస్ఐ సురేష్, ఈఈ భవాని, వెంకన్న, వార్డు ప్రజలు బొలిశెట్టి కృష్ణయ్య, నాగమల్లేశ్వరి, ఆర్పి మమత పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మొక్కలు నాటడం పర్యావరణహితమని పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ డి.అంజన్ రెడ్డి తెలిపారు. ఉమెన్స్ ఫర్ ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమములో భాగంగా గురువారం ఆయన మహిళ సంఘ సభ్యులచే ముక్తాపూర్ చెరువు వద్ద మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** పచ్చని చెట్లు మానవ మనుగడకు ఎంతగానో ఉప విరివిగా మొక్కలను వాటి ఏర్యావరణ సమయాన్ని యోగ వస్తాయని. జిల్లాజడ్జి ఎం. నాగ రాజు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం కోర్టు భవనాల సముదాయంలో మొక్కలు నాటిన సందర్భంగా ఆయన మాట్లాండు పర్యావరణాన్ని కాపాడితేనే రానున్న తరం యువత మనుగడ సాగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాదికారసంస్థ కార్యదర్శి పురుషోత్తమ్ రావు, న్యాయమూర్తులు సంపూర్ణనంద్, దుర్గాప్రసాద్, రోజారమణి, కులకరణి కవిత, ప్రేమజైన్, శాధిపు తో పాటుగా భీమార్జున్ రెడ్డి, ఎం.లెనిన్ బాబు, న్యాయవాదులు జి. చైనా వాస్ జోవా, పనివాలరాములు, కోర్టు ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ రావు గురువారం మండల పరిధిలోని అచ్చంపేట పట్టి 2020/2021 నుండి 2022/2023 వరకు గల నర్సరీ మరియు కంపోస్ట్ షెడ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్ట్యా మండలంలోని ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని అన్నారు. గ్రామ పంచాయతీ పరిశుభ్రతను, గ్రామాలలో చేస్తున్న అధికారుల పనితీరును మండల ఎంపిడివో లక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లక్ష్మి, దేవదానం, యశ్వంత్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందిన రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ సభ్యులు గొర్రె వీరబాబు కుటుంబానికి తోటి ఆటో కార్మికులు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. హుజూర్‌నగర్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన గొర్రె వీరబాబు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇటీవలె తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందడం జరిగింది. గురువారం రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ మట్టపల్లి అడ్డాకు చెందిన ఆటో కార్మికులు తమవంతు సహాయంగా కార్మికుల నుండి సేకరించిన రూ. 50,016 లను,25 కేజీల బియ్యం బస్తాలను మృతుడు బార్య వీరకుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడపంగు రాము,మునగ సైదులు,జక్కుల శ్రీను,దగ్గుపాటి బాబూరావు,కస్తాల రవి,పులిపాటి నాగరాజు,రాతికింది వెంకటరమణ,రాతికింది నరసింహారావు,అనిల్,అయిల ప్రేమ్,ఎస్‌కె హసీమ్,హబీబ్,నిజామొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌వి ఈ- క్యాంటిన్ ప్రారంభం



**ప్రజాపక్షం/చింతలపాలెం:** ప్రతి రేషన్‌కార్డు కుటుంబానికి 30 శాతం రాయితో పాటు నిత్యావసర సరుకులు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర ఇన్‌ఛార్జి సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో ఎస్‌వి ఈ క్యాంటీన్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఎస్‌విఈ కార్డు కలిగిన వారికి వ్యవసాయ అవసరాలకు ఎరువులు, క్రిమిసంహాకర మందులు కొనుగోలులో లోన్లు ఇవ్వడం జరుగుతుందని,ప్రతి ఒక్కరేషన్‌కార్డు కుటుంబానికి అండగా నిలవడానికి ఎస్‌వి ఈ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి అరుణ్, జక్రయ్య, సంతోష్, డిసిసిబీ డైరెక్టర్ వేముల రంగాచారి, డిసిసి ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, ఉస్తేల సృజన, ఇంద్రారెడ్డి, ప్రత్తిపాటి విజయ్, పద్మావతి, మంద ప్రసాద్, రాజా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అయిలయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/గుండాల;** ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ప్రజా సేవకుడు, ప్రజల మనిషి ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మోత్కుర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ గూడెపు కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణి చేసి ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయానికి రూ2.60 లక్షల విరాళం

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం తేల్దేవరపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారాముల శివాలయం, ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవం మరియు ధ్వజస్తంభ నిర్మాణం కోసం గురువారం పిసిసి సభ్యులు, చిత్రియాల పిఏసిఎస్ చైర్మన జాలే నర్సింహారెడ్డి 2,60,000 విరాళాన్ని ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. అనంతరం గ్రామస్తులు, ఆలయ కమిటి ఆధ్వర్యంలో జాలే నర్సింహారెడ్డిని సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జాలే నర్సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు భగవంతుని కృపతో సుఖ సంతోషాలతో, సకాలం వర్షాలు కురిసి సంవృద్ధిగా పంటలు పండి ఆనందంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పార్వతి, లక్ష్మణ్‌నాయక్, జైపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మహాలక్ష్మయ్య, తిరుపతయ్య, శ్రీను, ఆలయకమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అరికట్టాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** గంధమల ప్రాజెక్టును 3 టీఎంసీల సామర్థ్యం పెంచాలి, కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని, ఎఐకెఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్లెపు అడవయ్య, బేజాడి కుమార్ అన్నారు. ఖరీఫ్ సీజన్ లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన రైతాంగ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్, ఎఐకెఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడాల సోమయ్య, ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, మామిడాల బాల మల్లేష్, సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి, తమ్మిడి అంజయ్య, కోశాధికారి బర్మబాబు, జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆర్ సీత, పివైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ పాల్గొన్నారు.




## అర్హులైన వారికి ఇండ్ల ప్రొసీడింగ్స్ పట్టాలు ఇవ్వలేదు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో అర్హులైన వారికి ఇండ్ల ప్రొసీడింగ్స్ పట్టాలు ఇవ్వలేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ అన్నారు. నిజమైన అర్హులకు పిల్లా ప్రొసీడింగ్స్ ఇవ్వలేదని ఆరోపిస్తూ గ్రామస్తులు పెద్ద ఎత్తున గురువారం గ్రామంలో రోడ్డుపై రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన వారికి పట్టాలు ఇవ్వకపోవడంతో వారు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆరోపించారు. సెకండ్ విడ్తలోనైనా నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు పున పరిశీలన చేయాలన్నారు. గ్రామస్తులు శ్రీనివాస్, రమేష్, రామయ్య, లక్ష్మమ్మ, వెంకటమ్మ వెంకటేశ్వర్లు, జాంగిర్, భూమయ్య పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించడమే భూ భారతి చట్టం

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** భూ సమస్యలు పరిష్కరించడమే భూభారతి చట్టం యొక్క లక్ష్యమని అలంపూరు తాసిల్దారు మంజుల అన్నారు. గురువారం మండల పరిధిలోని జిల్లెలపాడు గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలపై 16 దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. పరిశీలించిన అనంతరం రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఆర్ఐ సుచరిత్ర, మాసం భాష దుర్గా సింగ్ రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు. రెవెనూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో అభాగ్యులకు ఆసరా

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** మున్సిపల్ కేంద్రంలో ఉన్న అభాగ్యులకు మతిస్థిమితం లేని వారు ఆశ్రయం పొందుతున్న అమ్మానాన్న అనాథ ఆశ్రమం లో ఏర్పాటుచేసిన మెడికల్ వార్డుకు మంచాలు పరుపులు లేవని అనాథ శరణాలయం నిర్వాహకుడు గట్టు శంకర్ కోరడంతో డాక్టర్ ఏవి శ్రీనివాసరావు, వసుంధర, (ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ డాక్టర్స్) సౌజన్యంతో స్పందించి అభాగ్యుల వైద్యం కోసం కావలసిన ఎనిమిది మంచాలు, పరుపులు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ దామెర యాదయ్య, ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ గతంలో కూడా డాక్టర్ అసోసియేషన్ నుండి మతిస్థిమితం లేని అనాథలకు కావలసిన వస్తువులను అందజేశామని అన్నారు.



# 20 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించండి

-ఉచిత వాహనం ఏర్పాటు చేస్తాం
-ఆరు నెలల్లో మార్పు చూపిస్తాం
'బడిబాట' కార్యక్రమంలో కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్





**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం నారపునేనిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అడిషనల్ కలెక్టర్ శ్రీజ, డిఈవో సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో గ్రామంలో ఉన్న నిరుపేద విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. గత సంవత్సరం ఇదే పాఠశాలలో ఒకే ఒక విద్యార్థిని చదువుతుండగా ఆ పాఠశాలను నిలుపుదల చేయకుండా విద్యను కొనసాగించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం పాఠశాలల ప్రారంభ సమయానికి బడిబాట కార్యక్రమంలో 20 మంది విద్యార్థుల వరకు పాఠశాలలో చేర్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మౌళిక వసతులు కల్పించి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తామని తెలిపారు. గ్రామంలో విద్యార్థుల కోసం వాహనాన్ని సైతం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలలో రిజల్ట్ కంటే ప్రభుత్వపాఠశాలల్లో రిజల్ట్ అధికంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1500 ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయని, వాటిలో 60 పాఠశాలలు జీరో స్థాయికి పడిపోయాయని తెలిపారు. జీరో స్థాయి ఉన్న పాఠశాలలను సైతం మౌళిక వసతులు కల్పించి పాఠశాలలు కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నారపనేనిపల్లి పాఠశాలలో చదువుతున్న ఒకే ఒక విద్యార్థిని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకొని ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సత్యనారాయణ, ఎంఈవో వెంకటేశ్వర్లు, ఎంపిడివో, పంచాయతీరాజ్ డిఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భారత జాతీయ మహిళా సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ 71వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం ఖమ్మం వన్‌టౌన్ ప్రాంతం ముస్తఫానగర్‌లో నిర్వహించిన వేడుకల్లో మహిళా సమాఖ్య ఖమ్మంజిల్లా సమితి అధ్యక్ష, కార్యదర్శులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతాదేవి పతాకావిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ చట్టసభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని పోరాడి సాధించినప్పటికీ బిజెపి ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయడం లేదని వారు ఆరోపించారు. మహిళల సంక్షేమం పట్ల బిజెపి ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని చట్టాన్ని అమలు పర్చడంలో విఫలమైందన్నారు. స్థానిక సంస్థలు మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కావాలని పోరాడిన ఘనత భారత జాతీయ మహిళా సమాఖ్యకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలన్నారు. మహిళలకు రూ. 2,500 నేటికి ఇవ్వడం లేదన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలను ప్రభుత్వం వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు. షీ టీమ్‌లను పెంచాలని, మహిళా పోలీస్ స్టేషన్లను కూడా ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల హక్కుల సాధన కోసం ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నిరంతరం పోరాటం సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల, నాగమణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి




**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** రానున్న రోజులు వర్షాలు తీవ్రంగా ఉంటాయన్న అంచనాతో ప్రకృతి విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తహశీల్దార్ జి.లూథర్‌విల్సన్, ఎంపిడిఓ ఎస్కే సిలార్‌సాహెబ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాలతో తిరుమలాయపాలెం రైతు వేదిక నందు ప్రకృతి విపత్తును ఎదుర్కొనేందుకు మండల, గ్రామస్థాయి అధికారులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల, గ్రామస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి వర్షాలకు ప్రభావితమయ్యే గ్రామాలను ముందుగానే పసిగట్టాలని ఆయన అన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాతో పాటు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా పలు గ్రామాల్లో తీవ్ర నష్టాన్ని కలిగించిందని, అలాంటి పరిస్థితి ఎదురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. గ్రామాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఎప్పటికప్పుడు సైడ్ కాల్వలను శుభ్రం చేయాలని, బ్లీచింగ్ చల్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అంటు వ్యాదులు ప్రబలకుండా ఉండేందుకు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, పశువులకు గాలికుంటు వ్యాధులు రాకుండా ముందుగానే పశువైద్యాధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పుల్లయ్య, ఎంపిఓ పి.సూర్యనారాయణ, మండల వ్యవసాయాధికారి సీతారామరెడ్డి, వైద్యాధికారులు వసుంధర, హారిక, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్ ఖలీల్, ఇరిగేషన్‌శాఖ ఇంజనీర్ రామకృష్ణ, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సివిల్ హెచ్‌ఒడికి ఎఐటియుసి ఆధ్వర్యంలో సన్మానం



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ హెచ్వోడీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు కు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్‌ఏఐటియుసి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సివిల్ హెచ్‌ఒడి వెంకటేశ్వరులు కు తన ఛాంబర్ లో శాలువాక, ఫ్లవర్ బొకే ను ఇచ్చినారు. సింగరేణిలో అత్యంత ముఖ్యమైన సివిల్ విభాగానికి ప్రధాన అధికారిగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కొత్తగూడెం రీజయన్ కార్యదర్శి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. వేతనాలు ఇతర సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.చంద్రశేఖర్, సిహెచ్ శ్రీను, కే.నరసింహా, లక్ష్మి, జ్యోతి, వినోద, కిరణ్, కళావతి, శేఖర్, నిర్మల, విజయశ్రీ, విజయలక్ష్మి,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** మండల పరిధిలో గురువారం జరిగిన పలు వివాహ,రిసెప్షన్ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లురి వల్లపు రెడ్డి,బొడ్డుపల్లి మహేందర్,గోలిగిరి,అనిల్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు లోబడే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



**ప్రజాపక్షం/గుండాల;** ప్రభుత్వ నిబంధనలకు లోబడే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని ఎంపిడివో దేవేందర్‌రావు అన్నారు. గురువారం ఆయన గుండాల మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని ఇళ్లు లేని ప్రతి పేదలకు సొంత ఇంటిని నిర్మించాలనే ఉద్దేశ్యంతో రూ. 5లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలను అనుసరించే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఇండ్లు లేని ప్రతి పేదకు ఇళ్లు కట్టించి ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని దీనిలో మొదటి విడతగా ఇండ్ల నిర్మాణం ప్రక్రియ ప్రారంభం అయిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మనోహర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదగిరి, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న, భాస్కర్, రమేష్, యాదగిరి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మడల పరిధిలోని వల్లూరు గ్రామానికి చెందిన లక్ష్మీ దేవి చిన్నమద్దిలేటి కుమారుడు (మహేంద్ర ప్రశాంతి)ల వివాహం శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం నందు జరగగా అలంపూరు ఎమ్మెల్యే విజయుడు వివాహ వేడుకకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు రవిపై అధిష్ఠానానికి కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుతో కలిసి పర్యటించిన సందర్భాన్ని తప్పుపడుతూ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి పై సొంత పార్టీ నేతలే అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఆయన పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ , టిపిసిసి ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ లను కోరారు. ఇటీవల బిఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడు తో సన్నిహితంగా ఉంటుంన్నారని, ఆ పార్టీ నేతల పెండింగ్ బిల్లులు ఇప్పిస్తూ పది శాతం కమీషన్ తీసుకంటున్నారని ఆరోపించారు. అలంపూర్ కాంగ్రెస్ నాయకుల మనోభావాలను దెబ్బతీసేలా మల్లురవి, సరిత వ్యవహరిస్తున్నారని పార్టీ వ్యిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వీరి పై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఏడాదిగా కాంగ్రెస్ ను పట్టించుకోవట్లేదని అలంపూర్ కాంగ్రెస్ నాయకులు తనగల సీతారాం రెడ్డి , నీలి శ్రీనివాస్, వెంకటేష్ తదితరులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ విషయమే స్థానిక నాయకులు అభ్యంతరం తెలపడంతో ఎంపీ మల్లు రవి స్పందించారు. యాదృచ్ఛికంగా ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, గద్వాల నియోజకవర్గం ఇంచార్జ్ సరిత ఇంటికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడును వెంట తీసుకెళ్లడం రాజకీయాలకతీతంగా జరిగిందని, కేవలం అభివృద్ధి పనులు విషయంలో చర్చించేందుకు మాత్రమే స్థానిక ప్రజా ప్రతినిధులు కలుస్తారని , నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి

## కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్







ప్రజాపక్షం/వైరా: రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం వైరా మండలం పూసలపాడు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా మనకు వచ్చే భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి వచ్చట్టం పరిధి మేరకు కృషి చేయాలని కలెక్టర్ తహశీల్దార్‌కు సూచించారు. సాదాబైనామా దరఖాస్తుల్లో భాగంగా లింక్ డాక్యుమెంట్ ఉండాలని, అదేవిధంగా సంబంధిత దరఖాస్తులు చట్ట ప్రకారం తప్పనిసరిగా నమోదు చేసి ఉండాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా ముందు క్షేత్రస్థాయిలో భూమి ఎవరి కబ్జాలో ఉందో పరిశీలిస్తామని అన్నారు. డెస్క్ వర్క్ ద్వారా పూర్తి చేసే దరఖాస్తులను వెంటనే పరిష్కరించి డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ హక్కుల్లో పేరు మార్పు, డబుల్ ఎంట్రీ తొలగింపు వంటి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ వంటి సమస్యలు క్షేత్రస్థాయిలో భూ సర్వే ద్వారా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. సాదాబైనామా దరఖాస్తులను హైకోర్టు తీర్పు ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు లైసెన్స్ సర్వేయర్లను ప్రభుత్వం అనుమతి ఇచ్చి శిక్షణ అందిస్తుందని మన జిల్లాలో 600 మందికి ప్రస్తుతం శిక్షణ అందుతుందని, త్వరలోనే గ్రామ కంట సర్వేలు నిర్వహిస్తామని అన్నారు. అసైన్మెంట్ ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సానుకూల దృక్పథంతో ఉందని పేదలకు మాత్రం పట్టాలు అందవని కలెక్టర్ తెలిపారు. అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు అవుతాయని, వీటి ద్వారా త్వరలో భూమి లేని వారికి ఇంటి పట్టాలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం కృషి చేస్తుందని, ప్రజలు భూ యజమానులు, రైతులు కూడా సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. భూ హక్కుల రికార్డులపై ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే గతంలో కేవలం సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, భూభారతి చట్టం ప్రకారం తహశీల్దార్ నుంచి సిసిఎల్ఎ వరకు రెవెన్యూ కోర్టు వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. భూ వివాదాలు ఇక్కడ ఖర్చు లేకుండా పరిష్కారం అవుతాయని కలెక్టర్ తెలిపారు. రైతులు సంప్రదాయ పంటలు మాత్రమే కాకుండా ఆయిల్‌ఫామ్ వంటి లాభసాటి పంటలను సాగు చేయాలని అన్నారు. కోతుల బెడద, వరద వంటి సమస్యలు ఉండవని, 4వ సంవత్సరం నుంచి రైతుకు మంచి ఆదాయం వస్తుందని, అప్పటి వరకు అంతర్ పంటల వలన ఆదాయం ఆర్జించవచ్చని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు మాత్రమే పంపిణీ చేస్తున్నామని, ఎక్కడైనా అనర్హులకు ఇళ్లు చేరితే స్థానికులు ఫిర్యాదు చేయాలని వెంటనే లిస్టు నుంచి పేరు తొలగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎన్.శేషు రెడ్డి, రైతులు మచ్చా బుజ్జి, గాలి శ్రీనివాసరావు, మచ్చా వెంకటేశ్వరరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రమాకాంత్‌కు ఘన సన్మానం



ప్రజాపక్షం/సత్తుపల్లి: పట్టణంలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ లో ప్రాజెక్ట్ సేఫ్టీ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న రమకాంత్ ప్రమోషన్ పై కేటీకే ఓసి 2 ( భూపాలపల్లి) ఏరియాకు మేనేజర్ గా బదిలీపై వెళుతున్న సందర్భంగా ఏ.ఐ.టి.యూ.సి, ఐ.ఎన్.టి.యూ.సి నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏ ఐ టి యుసి బ్రాంచ్, పిట్ కమిటీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ సుధాకర్, పిట్ కార్యదర్శి నరసింహారావులు మాట్లాడుతూ సుమారు మూడు సంవత్సరాలు జే.వి.ఆర్ ఓసి లో సుషి ఇంచార్జిగా, సేఫ్టీ ఆఫీసర్ గా ఉంటూ ఉద్యోగులతో కలిసి సంస్థ అభ్యున్నతికి పాటుపడుతూ, ఉత్పత్తి సాధనలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యూ.సి నాయకులు ఉపేంద్ర చారి, వీరభద్రు, శ్రీధర్, యాకుబ్ పాషా, అప్సర, భాష, శ్రీకాంత్, సుమంత్, దానియల్, నాగేశ్వరరావు, రామచంద్రర్, ఉప్పలయ్య ,రాజేష్ లు పాల్గొన్నారు. ఐ.ఎన్.టి.యూ.సి ఆధ్వర్యంలో ఐ.ఎన్.టి.యూ.సి నాయకులు జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు, బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో రమాకాంత్ ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సేఫ్టీ ఆఫీసర్ రమాకాంత్ జేవిఆర్ ఓసి లో సేఫ్టీ ఆఫీసర్ గా ఉద్యోగులతో కలిసి మెలిసి, వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ రక్షణతో కూడిన ఉత్పత్తి జే.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారని తెలియజేశారు. సుదీర్ఘకాలం కొత్తగూడెం ఏరియా జీకే ఓసీలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగుల మన్ననలు పొందారని. అదేవిధంగా జేవిఆర్ ఓసి లో కూడా ఉద్యోగుల మనసులో తనదైన ముద్ర సాధించుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజలు సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే రాగమయి



ప్రజాపక్షం/సత్తుపల్లి: ప్రజలు సుఖ, సంతోషాలతో సుభిక్షింగా ఉండాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి. గురువారం మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో జరిగిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనటంతో పాటు కాకర్లపల్లి గ్రామంలో జరిగిన ముత్యాలమ్మ తల్లి గుడి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు ఎమ్మెల్యే రాగమయి. కిష్టారం గ్రామం లో సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ ల వల్లన గృహం దెబ్బతిన్న బాధితులకు ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం సింగరేణి వారి సహకారంతో నూతన ఇంటిని నిర్మించి ఇస్తామన్న మాట ప్రకారం సింగరేణి, కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో నూతన ఇంటిని నిర్మించి, గృహ ప్రవేశానికి హాజరైనారు. అదేవిధంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు భట్టి, పొంగులేటి, తుమ్మలకు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్, సింగరేణి జీఎం షాలోమ్ రాజు, పిఓలు ప్రహ్లాద్, నరసింహారావు, గ్రామ నాయకులు నరుకుళ్ళ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# వైరా మండల సమాఖ్య సిపి శ్రీనివాసరావు గుండెపోటుతో మృతి





ప్రజాపక్షం/వైరా: వైరా మండల సమాఖ్య క్లస్టర్ కోఆర్డినేటర్‌గా గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తేజావత్ శ్రీనివాసరావు గుండెపోటుతో మృతి చెందాడు. తేజావత్ శ్రీనివాస్ స్వగ్రామం నేలకొండపల్లి మండలం అజయ్ తండా గ్రామం శ్రీనివాసరావు కొడుకు కూతురు ఉన్నారు. శ్రీనివాసరావు భార్య సునీత నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీనివాసరావు మరణంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వైరా మండలం సిరిపురం క్లస్టర్ సిసిగా తేజావత్ శ్రీనివాసరావు గత నాలుగు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీనివాసరావు మరణవార్త తెలుసుకున్న డిఆర్‌డిఓ డి.సన్యాసయ్య అజయ్ తండా వెళ్లి శ్రీనివాసరావు భౌతికకాయం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చే తక్షణ సహాయం క్రింద రూ.30వేలు శ్రీనివాసరావు కుటుంబానికి అందజేశారు. శ్రీనివాసరావుకు నివాళులు అర్పించిన వారిలో డిపిఎం దర్గయ్య, పి.రాజేష్, హెచ్ఆర్ ఏపిఎం కిరణ్‌రాయి, వైరా ఏపిఎం చిన్న వెంకటేశ్వర్లు, కె.శ్యామ్‌కుమార్, వెంకటరామారావు, తిరుమలరావు, శ్రీనివాసరావు, వైరా మండలంలోని పలువురు సిపిలు, గ్రామదీపికలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/పెనుబల్లి: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్లాస్టిక్ ను, ప్లాస్టిక్ ద్వారా వచ్చే పొల్యూషన్ ను అంతమొందించడం కోసం పులిగుండాల ఎకో టూరిజం లో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి వేశారు. ప్రధాన మంత్రి పిలుపు మేరకు ఏక్ పేడ్ మా కె నామ్ అనుసరించి మొక్కలు నాటారు. అనంతరం ప్లాస్టిక్ రహిత పులి గుండాల కోసం జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, డాక్టర్ కడవెండి వేణుగోపాల్, సామాజికవేత్త పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత వారి ధర్మపత్ని కడవెండి అరుణ కుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ఆర్ఓ ఉమ, తల్లాడ, డివైఆర్ఓ రాంసింగ్ కల్లూరు, డివైఆర్ఓ సురేష్ కుమార్, గట్టుగూడెం, ఎఫ్ఎస్ఓ కాలు, ఎఫ్‌బిఓ భరత్, ఎఫ్‌బిఓ లావణ్య, ఎఫ్‌బిఓ సమత, ఎఫ్‌బిఓ నాగరాజు, ఎఫ్‌బిఓ మస్తాన్ రావు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం



ప్రజాపక్షం/అశ్వాపురం: ప్లాస్టిక్‌ను నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని ఎంపీడీవో ముత్యాల రావు అన్నారు. ఈ సందర్భంగా తుమ్మలచెరువు నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుతూ పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్‌ను సేకరించడం, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. తుమ్మలచెరువును వీక్షించడానికి వస్తున్న పర్యాటకులు ప్లాస్టిక్‌ను తీసుకురాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని నోటీస్ బోర్డు లాంటివి పెట్టాలని పంచాయితీ సిబ్బందితో చెప్పారు. అనంతరం మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ రమేష్, ఏపీ సీతారామయ్య, తుమ్మల చెరువు పంచాయితీ సిబ్బంది, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



ప్రజాపక్షం/ఇల్లెందు: ఏరియాలోని పలు గనుల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం గురువారం ఎస్‌ఓటూ జీఎం రామస్వామి ఆధ్వర్యంలో ఏరియా జీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పర్యావరణ ప్రతిజ్ఞ చేసి, జీవావరణ వ్యవస్థ పునరుద్ధరణ అనే నినాదంతో ప్రతీ ఒక్కరూ పరిసరాలతో పాటు మనవంతుగా పరిసరాలలో ప్రకృతిని కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం గిరిధర్‌రావు, ఏరియా ఇంజినీర్ ఆర్.వి. నర్సింహారాజు, డీజీఎం పర్సనల్, సివిల్ అధికారులు జీ.వి.మోహన్‌రావు, రవికుమార్, పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, పర్చేస్ అధికారి దిలీప్, నాణ్యత అధికారి రామదాసు, సంఘం ప్రతినిధులు జె.వెంకటేశ్వర్లు, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## - మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి

ప్రజాపక్షం/భద్రాచలం : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన కేంద్రకమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నర్సింహాచలం, అలియాస్ గౌతమ్, అలియాస్ సుధాకర్ మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం నేషనల్ పార్క్ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు నడుమ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. మావోయిసు పార్టీ సభ్యులు అటున్నారనే పక్కా సమాచారం మేరకు పోలీసులు కూంబింగ్ మొదలుపెట్టారు. దీంతో మావోయిస్టు పార్టీకి మరో సారి పెద్దదెబ్బతగిలినట్లు అయింది. ఇతనిపై రూ.40 లక్షల రివార్డు ఉంది. ఛత్తీస్‌గఢ్‌తో పాటు పలు ప్రాంతాల్లో జరిగిన ఘటనల్లో ఈయన పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్నారు. సుధాకర్ స్వగ్రామం ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంగా తెలుస్తోంది. కాగా మృతుడు సుధాకరా కాదా అనే ప్రచారం సాగుతోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.